రేపు నేను విడుదలచేయబడుతాను. జైలు జీవితం నాకో నూతనత్వాన్ని ప్రసాదించింది. నాకీ ప్రపంచంమీద విసుగుపుట్టింది...............

# ★ జైలు జీవితం

రచయిత :
శంకదారు సాత్యకిరావు

★

అంతా 'కాఫీ' గ్లాసులను ఖాళీచేసి బల్లమీదపెట్టారు. ఆ రోజున దివాన్జీ పుట్టినరోజు పండగ. 50 సంవత్సరాలొచ్చినప్పటికీ మా డా. దివాన్జీ పుట్టినరోజుపండగ చేసుకోక మానడు. మిత్రులంతా కబుర్లు చెప్పుకుంటూ అనేక విషయాలను గురించి చర్చించుకొంటున్నారు. వారు మాట్లాడుకొనే దానిలో ప్రపంచంలోని అన్ని విషయాలు దొర్లిపోతున్నాయి

దివాన్జీనాలుగు కేప్స్టన్ సిగరెట్టు పెట్టెలను తెచ్చి వారిముందు వేశాడు. తలొకసిగరెట్ తీసి అంటించారు. మళ్ళీ సంభాషణ ప్రారంభించారు. "జైలు జీవితం కంటే హాయిగా రెండు నిమిషాలలో ప్రాణంపోయే ఉరిశిక్ష నయం" అన్నాడొక మిత్రుడు "బ్రతికుంటే జలుసాకు తినవచ్చు ఉరిశిక్షకన్నా జైలు జీవితమే మంచిది" అన్నాడు ప్రసాద్.

"జైలు జీవితమే! అమ్మో! దానికంటే ఉరిశిక్షే మంచిది" అన్నాడు దివాన్జీ "జైలంటే అంత భయపడ్తారెందుకు దివాన్జీ! నాకేగనుక యావజ్జీవ కారాగారవాస శిక్షవేస్తేహాయిగాఅనుభవిస్తాను" అని అన్నాడు ప్రసాద్.

యావజ్జీవం కాదోయ్! ఒక్క సంవత్సరం ఉండగలవా నీ జైలులో గడపటమంటేమాటలనుకున్నావా' అన్నాడు దివాన్జీ. మాటలు వాదనలోకి దిగినవి, ఇద్దరికీ తమ మాట నెగ్గాలన్న పట్టుదల ఎక్కువైంది. "ఒక్కసంవత్సరంకాదు, అయిదేళ్ళుంటాను నీ యిష్ట ప్రకారం" అన్నాడు ప్రసాద్. "ఆ! అయితే అయిదువేలు పందెం!" అన్నాడు దివాన్జీ. "అయామ్‌రెడీ" అన్నాడు ప్రసాద్. ఇంకేముంది? వ్యవహారం ముదిరింది దివాన్జీ బంగళాలో అయిదేళ్ళపాటు ప్రసాద్ ఏకాంతవాసం అనుభవించేటట్లుతరువాతప్రసాద్‌కు దివాన్జీ అయిదు వేలు ఇచ్చేటట్లున్నూ స్నేహితులు ఎగ్రిమెంటు వ్రాయించారు. నవ్వులే నిజాలయినాయి. సరిగ్గా అయిదేళ్ళకు ఏరెండు నిముషాలు తక్కువయినాకూడాఅయిదు వేలు చెల్లించే బాధ్యత దివాన్జీకి వుండదు. ఖైదీకావలసిన వస్తువులన్నీ తెప్పించుకోవచ్చు పేపర్లు, పుస్తకాలు, బట్టలు, భోజనం అంతా కిటికీలోనుంచే ఖైదీకి అందజేయబడుతుంది. ప్రసాద్‌ను దివాన్జీ బంగళాలో ఖైదీగాపెట్టి మిత్రులంతా వెళ్ళిపోయారు.

మొదటి సంవత్సరమంతా ఖైదీ నిరాశతో చాలా విచారంగా గడిపాడు. అప్పుడప్పుడు ఏడ్వటంకూడా వినపడేది. రెండవ సంవత్సరంలో ఒంటరిజీవితానికి అలవాటుపడ్డాడు. రాత్రింబగళ్లు కూర్చుని చదవటమే అతనిపని. ఖైదీకి కావలసిన పుస్తకాలు అందించలేక దివాన్జీ అవస్థపడేవాడు. "అయిదేళ్లు ఏకాంతవాసం గడపొచ్చాడా; నేనుఅయిదువేలివ్వొచ్చానా!" అని అనుకున్నాడు దివాన్జీ.

చూసుండగానే నాలుగేళ్లు గడచిపోయేటప్పటికి దివాన్జీకి భయం కలిగింది. నిజంగానే అయిదువేలివ్వాలని.

"రేపు వుదయంతో అతనికి అయిదేళ్లు నిండుతవి. రేపు వుదయమే నేనుకూడా అయిదువేలు గుమ్మరించాలి" అని దివాన్జీ ఖంగారు పడిపోతున్నాడు. "ఆజైలులోనే వీడుచచ్చిపోతే ఎంత బాగుండును" దివాన్జీగొణుక్కోటం మొదలెట్టాడు. గోడనున్న గడియారం రంగున మోదుకొట్టింది. కిటికీలోనుంచి బయటకుచూచాడు దివాన్జీ. అంతా కటికచీకటి. వ్రేలాడుతున్న కరవాలాన్నితీసి మొలకు చుట్టాడు. పాతతాళపు చెవులగుత్తిని తీసుకొని బంగళాదగ్గరకు వచ్చాడు. లోపల లైటు వెలుగుతూ వుంది. ఖైదీ కుర్చీలో కూర్చునివున్నాడు. దివాన్జీ

(తరువాయి 18-వ పేజీలో)

నిజంగా ఆలోచిస్తే వ్యభిచారానికి నేటి సమాజంలో కారణం కడుపుమంటలు. అది బీదల్లో బహిరంగ పడుతోంది, ధనికుల్లో దాగుతోంది, వారి కొకసరదా పేదలకొక సంపాదన. ఆర్థికంగా వారు పడేబాధలు. దిక్కులేని వారి ఆకలి అరుపులు దేశాన్ని ఇన్ని విధాలుగా క్షీణింప చేస్తున్నారేమో-వారు నేటి సంఘంలో వ్యభిచారానికి యంత్రాలుగా మారు కామానికి కానుకలయ్యారు.

వ్యభిచారం అనాదినుంచీ వస్తున్న ఆచారాలవల్ల సంఘంలో వేళ్ళుతోసుకున్న వృద్ధవట వృక్షం ఆయింది. వేళ్లు పాతుకుపోయి వ్యభిచారం సాంఘిక వ్యవస్థ విడుస్తే ఆకలి, తృప్తికోసం వేరే గత్యంతరంలేక తమ అమూల్యమైన శీలాన్ని అమ్ముకున్నారు. అవసరంవలన కార్యం తత్ఫలితంగా సృష్టింపబడుతుందని రుజువవుతుంది.

మానవుడు బట్టకట్టడం ఎరుగని దశలో ఆ సమాన వయస్కులంతా గుంపులుగా ఉండటం యువతీయువకుల కార్యకలాపాల నిర్ణయంలేక స్వతంత్ర జీవనంపోయి అనిపింపచేస్తోంది నేటి సంఘంలోని మానవునికి విజ్ఞానం అంత వెనక్కి, విపరీత పరిస్థితులకి పెడత్రోయడమేనా?

వ్యభిచారం వ్యక్తికన్నా సామాన్యమే సంఘంలో ఇంచుమించు ప్రతి స్త్రీ పురుషులలోను వ్యక్తిగతంగా వెతికితే కన్పిస్తోంది అంటే ఇది విజ్ఞాన విచక్షణాల్లో పెద్దగా ఒక అందం అయింది. ఒక గొప్పతనంగా పరిగణింపబడుతోంది. కడుపుకక్కుర్తికోసం బాధపడి ఆచరించే వారిని అధములుగా చూచి ఆనందిస్తారు. సంఘీయులు-వారిలో లేనట్లు వ్యభిచారం నిర్మూలింపబడాలంటే. గొప్పచైతన్యం రావాలి మనలో !!

## జైలు జీవితం

[12-వ పేజీ తరువాయి]

వచ్చిన చప్పుడుకుకూడా కుర్చీలోనుంచి ఖైదీ లేవనే లేవలేదు. యీ అయిదు సంవత్సరాలనుంచి ఆ విధంగా కదలకుండా కూర్చోవటం నేర్చుకున్నాడు,

దివాన్జీ బంగళా తలుపుతాళం తీశాడు అయిదేళ్ల నాడు వేసిన తాళం; తీస్తుంటే కిర్రు కిర్రుమన్నది. యీ చప్పుడుకె ఖైదీలేచి ఏమన్నా అంటాడేమో అనుకున్నాడు కాని అతిడుకదల్లేదు. బల్లమీదపుస్తకాలు గుట్టలు గుట్టలుగాపడివున్నవి గడ్డం జుట్టు బాగాపెరిగి ఋషీశ్వరుడులాగా వున్నాడు. సూర్యరశ్మి ఎటువంటిదో ఎరగనందువల్ల అతని శరీరం పండుబారిపోయింది. ఖైదీ చదువుతూ, చదువుతూ నిద్రపోయాడనుకుంటాను, అతని ఒళ్లోకూడా ఒక పుస్తకంవుంది. "చంపివేయటానికి ఇదే మంచిసమయం" అనుకున్నాడు దివాన్జీ ఇంతలో నేదివాన్జీ కాళ్ళకేదో కాగితం తగిలింది; ఆతృతతో దానిని తీసిచూశాడు.

"రేపటితో అయిదు సంవత్సరాలు నిండిపోతయ్. రేపు నేను విడుదల చేయబడతాను. స్వేచ్ఛగా తిరగగలుగుతాను కాని యీ ఐదు సంవత్సరాలనుంచీ జైలులో చదివిన పుస్తకాలద్వారా కావలసినంత ప్రపంచానుభవాన్ని సంపాదించాను. జైలుజీవితం నాకో నూతనత్వాన్ని ప్రసాదించింది. నాకీ ప్రపంచంమీదే విసుగు పుట్టింది. కొన్నాళ్లక్రిందట నాకొచ్చే ఏదు వేలుకోసం ఎన్నో కలలుగన్నాను. ఎప్పుడనుభవించుతానా అని ఉవ్విళ్ళూరాను. కాని నేడు నాకవన్నీ అనవసరం, యీ ప్రపంచంలో వుంటానికే నాకిష్టం లేదు. అందుచేత నిర్ణీతసమయానికంటే ముందుగానే నేనుచనిపోయి దివాన్జీకి నాకు జరిగిన ఒడంబడికను విచ్ఛేదంచేస్తున్నాను."

దివాన్జీ అదంతా చదువుకుని రెండానందాశ్రువులు ఆ కాగితంపై రాల్చాడు.

"కంట్రోల్ ఉత్తరువులు ఆధిక్యతకు భంగకరంగా వున్నవి. ఈ ఉత్తరువులవల్ల నిజంగా అవసరంలో వున్నవారికి సహాయపడలేదు. రాయలసీమ అంతటిని ఒక్క గుంటూరుజిల్లా ఆదుకోలేదు. అందుచేత రాయలసీమ తనవారిని కాదని పరాయివారి దయాధర్మంమీద ఆధారపడాలి. ఇది సహింపరాని విషయం.

"బళ్లారిజిల్లాలోని ఆరు కన్నడతాలూకాలు యిప్పుడు రాయలసీమలోనే వున్నవి. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్, తమిళనాడు కాంగ్రెస్—ఈ రెండుసంస్థల ఆధిపత్యంలోవున్న చెన్నపురి ఆంధ్రప్రాంతంలో చేర్చబడ్డం సబబే అయితే రెండవమండలంలోవి తమిళజిల్లాలు రెంటిని ఆ మండలంనుంచి తీసివేయ్యాలి. ఆంధ్ర ప్రాంతమంతా ఒకేమండలంగా నిర్ణయించాలి. ఆంధ్రప్రాంతంలోని ఆహారధాన్యాలలో ప్రథమంగా ఆంధ్రజిల్లాలలోనే వినియోగించాలి. అక్కడ సరిపోగా యింకా మిగిలితే, అప్పుడు ఆ మిగులు ధాన్యాన్ని మరెక్కడికైనా ప్రభుత్వపరంగాగాని, వ్యాపారస్థులద్వారాగాని పంపవచ్చు. —స్వామి సీతారాం,